
ప్రజాశక్తి
శుక్రవారం 5 జులై 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





కలెక్టర్ ఆనంద్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి -నెల్లూరు :రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయుటలో తన వంతు కృషి చేస్తానని నూతన జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు.గురువారం నూతన కలెక్టర్ గా ఓ. ఆనంద్ ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. వేద పండి తులు ఆయన్ను ఆశీర్వదించారు. జాయింట్ కలెక్టర్ సేథు మాధవన్, కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి, ఇన్‌ఛార్జి డి ఆర్ ఒ పద్మావతి నూతన కలెక్టర్ ఆనంద్ కు స్వాగతం పలికారు. అనంతరం మీడియాతో మాట్లా డుతూ, సర్వీస్ లో మొదటి పోస్టింగ్ సబ్ కలెక్టర్ గా ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు లో పని చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం కలెక్టర్‌గా ఈ జిల్లా కు రావడం సంతోషం గా ఉందన్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఓ ఆనంద్

మీ యాక్షన్‌కు.. మా రియాక్షన్ ఉంటుంది..!

సిఎం చంద్రబాబుకు జగన్ హెచ్చరిక - జైల్లో పిన్నెల్లితో ములాఖత్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్రంలో విధ్వంస పాలన సాగుతుందని, ఇదే జరిగితే మా రియాక్షన్ కూడా చాల్చి వస్తుందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం నెల్లూరు జిల్లా జైల్లో ఉంచిన మాచర్ల మాజీ ఎంఎల్‌ఎ పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో ఆయన గంటపాటు ములాఖత్ అయ్యారు. విజయవాడ నుంచి హెలికాప్టర్‌లో వచ్చిన ఆయన కనుపర్తిపాడులోని ఎస్తేట్ పొలాలలో దిగారు. అక్కడ ఆయనకు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు పి.చంద్రశేఖర్‌రెడ్డి స్వాగతం పలికారు. పోలీసుల బందోబస్తు సరిగా లేకపోవడంతో జనం హెలికాప్టర్ వద్దకు పరుగులు తీశారు. జగన్ వ్యక్తిగత భద్రతా సిబ్బంది ఇబ్బందులు పడ్డారు. అక్కడ నుంచి నేరుగా జిల్లా జైలుకు చేరుకున్నారు. సుమారు గంటపాటు జైల్లో ఆయనతో భేటీ అయ్యారు. అనంతరం జగన్ మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పాపాలు పండుతున్నాయని, రాష్ట్రంలో విధ్వంస రాజకీయాలకు పాల్పడుతూ విష సంస్కృతికి చంద్రబాబు బీజం వేస్తున్నారని, దీనికి ఫుల్ స్టాప్ పెట్టకపోతే రియాక్షన్ కూడా అదే స్థాయిలో ఉంటుందంటూ తీవ్ర హెచ్చరికలు చేశారు. ఆస్తులు ధ్వంసం చేస్తూ తిరిగి బాధితులపైనే తప్పుడు కేసులు పెట్టి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని, ఇది ఏ మాత్రమూ న్యాయం కాదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో, మంచి పాలన అందించడంలో చంద్రబాబు దృష్టిపెడితే మంచిదన్నారు. ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా విధ్వంస చర్యలు జరుగుతున్నాయని, కేవలం తెలుగుదేశం పార్టీకి ఓటు



హెలికాప్టర్ వద్దకు జనం దూసుకురావడంతో అక్కడ నుండే అభివాదం చేస్తున్న వైసిపి నేత జగన్‌మోహన్‌రెడ్డి

వేయలేదు అన్న కారణంతో ఏకంగా ఆస్తులను ధ్వంసం చేస్తున్నారన్నారు. వీళ్లే కొడతారని, మళ్లీ వీళ్లే అవతలివైపున ఉన్న వారిపై కేసులు పెడతారని, ఇంతటి దారుణంగా ఈరోజు రాష్ట్రంలో పరిపాలన సాగిస్తున్నారని విమర్శించారు. గత 5 సంవత్సరాల వైసిపి పరిపాలనలో ఉండగా కులం, మతం, ప్రాంతం, చివరకి ఏ పార్టీకి ఓటు వేశారన్నది కూడా చూడకుండా ప్రతి పథకం, ప్రతి మంచి కూడా అర్హత ఉన్నది మాత్రమే ప్రామాణికంగా తీసుకుని ప్రతి ఇంటికీ డోర్ డెలివరీ చేశామన్నారు. చంద్రబాబు నాయుడుకు ఓటు వేయలేదని కారణంతో ఆస్తులు ధ్వంసం చేస్తున్నారని,ఇంతటి అన్యాయంగా రాష్ట్రాన్ని రావణకాష్టం చేస్తున్నారని,. మాజీ సిఎం రాజశేఖరరెడ్డి విగ్రహాలను విరగ్గొడుతూ, పగలగొడుతున్నారన్నారు. ఇవన్నీ శిశుపాలుని పాపాల మాదిరిగా పండుతాయని హెచ్చరించారు. ప్రజలు ఎందుకు మీకు ఓటు వేశారో చంద్రబాబు నాయుడు ఆలోచన చేయాలని, ప్రజలకు మంచి చేసి వైసిపి ఓడిపోయిందన్నారు. చంద్రబాబు నాయుడు చేసిన మోసపూరిత హామీలకు ప్రజలు కాస్తో కూస్తో కొద్దిగా ఆకర్షితులై, ఆ 10 శాతం ఓట్లు అటు షిఫ్ట్ అయి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చారన్నారు. రైతులకు రైతు భరోసా కింద ఏడాదికి రూ.20 వేలు ఇస్తానన్నారని, ఖరీఫ్ ప్రారంభమైనా ఇవ్వలేదన్నారు. అమ్మఒడి ఇవ్వలేదన్నారు. రెడ్ బుక్‌లు పెట్టుకుని ఆస్తుల ధ్వంసం చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ వాళ్ల స్థాయిలో రెడ్ బుక్ అని చెప్పి పెట్టుకుని ఉన్నారని తెలిపారు. చంద్రబాబు స్థాయిలో ఒక రెడ్ బుక్, లోకేష్ స్థాయిలో మరో రెడ్ బుక్, ఎమ్మెల్యే స్థాయిలో, మండల స్థాయిలో, గ్రామ స్థాయిలో ఇలా రెడ్ బుక్‌లు పెట్టుకుని ఏం చేస్తున్నారు? అతి దారుణంగా అన్యాయంగా ఆస్తుల ధ్వంసం చేస్తున్నారన్నారు. రాష్ట్రం మొత్తం దాన్ని చూస్తోందన్నారు. ఎవరూ మాట్లాడటం లేదన్నారు. దొంగ కేసులు పెడుతున్నారన్నారు. చీనీ చెట్లు నరికేస్తున్నారని తెలిపారు. జేసీబీలు, ప్రొక్లెయిన్లపై స్వయంగా ఎమ్మెల్యేలు తిష్ట వేసి ఏకంగా మాలు బిల్డింగులు పగలగొట్టే కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై ఏకంగా 307 సెక్షన్ కేసు అంటే హత్యాయత్నం కేసు పెట్టారన్నారు. ఏరకంగా అన్యాయంగా తనను జైల్లో నిర్బంధించారో చూస్తున్నామన్నారు. జగన్ వెంట ఎంఎల్‌సి బల్లి కళ్యాణ్ చక్రవర్తి, మాజీ మంత్రులు అంబటి రాంబాబు, పి.అనిల్‌కుమార్‌యాదవ్, మాజీ ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంఎల్‌ఎ కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, మనుక్రాంత్‌రెడ్డిలు ఉన్నారు. అనంతరం హెలికాప్టర్‌లో తాడేపల్లి బయల్దేరి వెళ్లారు.

విద్యా సంస్థల బంద్ విజయవంతం

నీట్ ఫలితాలపై సమగ్ర విచారణ చేపట్టాలి - విద్యార్థి సంఘాలు డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు

ఇటీవల ప్రకటించిన నీట్ పరీక్షా ఫలితాలపై సమగ్ర విచారణ నిర్వహించాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల ఐక్యవేదిక నిర్వహించిన జాతీయ బంద్ నగరంలో ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించారు. గురువారం నగరంలోని వి.ఆర్.సి సెంటర్ ప్రాంతంలో విద్యార్థి సంఘాలు రాస్తారోకో నిర్వహించాయి. గత నెల 4వ తేదీన విడుదలైన నీట్ ఫలితాలపైన సమగ్ర విచారణ జరిపించాలని ఆందోళన చేస్తూ దేశ వ్యాప్తంగా విద్యార్థి సంఘాలు ఆందోళన చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకుని విద్యార్థులకు న్యాయం చేయాలని చేయాలని డిమాండ్ చేశారు. నగరంలోని నిర్వహించిన రాస్తో రోకా కార్యక్రమంలో పాల్గొన్న వామపక్ష విద్యార్థి సంఘం నాయకులు ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి హర్ష, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు సునీల్,ఏ ఐ ఎస్ బి రాష్ట్ర అధ్యక్షులు వివిఎస్ చైతన్య



నెల్లూరులో రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

మాట్లాడారు. దేశంలో వైద్య విద్యకు ప్రతిష్టాత్మకమైన నీట్ పరీక్షల ఫలితాల పై అనేక రకాల అనుమానాలు వ్యక్తం అయ్యే విధంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్‌టిఎ ఫలితాలు విడుదల చేసిందన్నారు. వాస్తవానికి నీట్ పరీక్షలకు 24 లక్షల మంది దేశవ్యాప్తంగా దరఖాస్తు చేసుకోగా పరీక్షలకు 23.33 లక్షల మంది హాజరయ్యారన్నారు. ఈ పరీక్షా ఫలితాలు వెల్లడించగా దేశవ్యాప్తంగా ఆల్ ఇండియా ర్యాంక్ 67 మంది విద్యార్థులు సాధించారన్నారు. ర్యాంకులు వచ్చిన వారిని ఒక్కసారి పరిశీలిస్తే పరీక్షల్లో మంత్రి ప్రతిభను కనపరిచిన టాప్ స్కోర్ సాధించిన ఆరుగురు విద్యార్థులు హర్యానా ప్రాంతానికి చెందిన వారే కావడం గమనార్హమన్నారు. ఒక పరీక్ష కేంద్రంలో పరీక్షలు రాసిన విద్యార్థులకు మాత్రమే ఆల్ ఇండియా ర్యాంకులు రావడం ఎలా సాధ్య మౌతుందన్నారు. దేశవ్యాప్తంగా ఇంత పెద్ద సమస్య ఎదుర్కొంటున్న విద్యార్థుల పక్షాన మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పందించ పోవడం బాధాకర మన్నారు.కార్యక్రమంలో నరేంద్ర,ఎఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు శివమ్ వర్మ, పి డిఎస్ యు రూరల్ అధ్యక్షులు షారుఖ్ వాసు పక్ష విద్యార్థి సంఘాల నాయకులు అక్షయ్, ఆకాష్, శరన్,సాయి, ప్రతాప్, అల్లాఫ్, అబ్బుల్, చరణ్, విష్ణుశ్రీ ఉన్నారు.

ఉలవపాడు :నీట్ పరీక్షలో అక్రమాలను నిరసిస్తూ విద్యార్థులు చేపట్టిన ఆందోళన విజయవంతమైంది. సుప్రీంకోర్టు హైకోర్టులో కేసులు వేశారు. ఇక్కడ జరిగిన ఆందోళనా కారక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు సుమంత్ ఆకాష్ చందు శివ దేవా రాజు పాల్గొన్నారు.

'అల్లూరి' జీవితం స్ఫూర్తిదాయకం : కలెక్టర్

ప్రజాశక్తి -నెల్లూరు : స్వాతంత్రోద్యమంలో అశువులు బాసిన అల్లూరి సీతారామరాజు జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు.అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమం గురువారం కలెక్టరేట్ లో నిర్వహిం చారు. కలెక్టరేట్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ ఆనంద్ పుష్పమాలలు వేసి ఘనంగా నివా ళులు అర్పించారు. అల్లూరి స్ఫూర్తిని కొనియాడారు. జిల్లా సంయుక్త కలెక్టర్ సేథు మాధవన్ , కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి, ఇంచార్జి డి ఆర్ ఓ పద్మావతి, రెవిన్యూ శాఖ ఉద్యోగులు ఉన్నారు.



అల్లూరి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కలెక్టర్

'టిఆర్ఆర్' కళాశాలలో

కందుకూరు : కందుకూరు టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి నిర్వహించారు. కళాశాల చరిత్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రవికుమార్ భారత స్వతంత్ర ఉద్యమంలో అల్లూరి సీతారామరాజు పాత్రను, అతను అందించిన స్ఫూర్తిని వివరించారు. చరిత్ర అధ్యాపకులు డాక్టర్ డి. రామాంజనేయులు మాట్లాడారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండల నరేంద్ర మరియు కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



కందుకూరులో..

తోటపల్లిగూడూరు :మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఆంధ్రుల అభిమన్యుడు అని ఎంపిడిఒ సూపరిం టెం డెంట్ ఆర్. కౌ సల్య పేర్కొన్నారు. గురువారం ఎంపిడిఒ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రఘునాథరె డ్డి, వరలక్ష్మి, వై. వేణుగోపాల్, ఎన్ ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

టౌన్ ప్లానింగ్ అధికారిపై విచారణ చేపట్టాలి

నెల్లూరు సిటీ :నగరంలోని పంట కాలువలు, డ్రెయినేజీ కాలువలను ఆక్రమించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని దానిమీద మూడు అంతస్తుల గహాలు నిర్మిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారికి వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లగా వినతి పత్రం తీసుకోకపోగా, కనీసం సమస్యను వినడానికి కూడా ససేమేరా అన్న టౌన్ ప్లానింగ్ అధికారిపై విచారణ చేపట్టాలని సిపిఐ నగర నాయకులు వాటంభేటీ నాగేంద్ర డిమాండ్ చేశారు. కార్పొరేషన్‌లో ఆమె అర్జీ స్వీకరించనందున బయట ఉన్న కుర్చీకి గురువారం ఆయనవినతి పత్రం అందించి నిరసన తెలిపారు.సిపిఐ నాయకులు పి. లీలామోహన్, నరసింహారావు ఉన్నారు.

కోడూరులో గ్రామసభ

తోటపల్లిగూడూరు: మండలంలోని కోడూరు మేజర్ పంచా యతీలో గురువారం అధికారులు గ్రామసభ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యం లో జరిగిన ఈ సమావేశంలో టిడిపి నేతలు ఊటుకూరు అవినాష్, దేవా, దామవరపు దయాకర్, దండు వాసు, బత్తల వెంకటరమణయ్య పలు సమస్యలను పంచాయితీ కార్యదర్శి దష్టికి తెచ్చారు. ప్రజల ప్రయోజనం కోసం కొత్తకోడూరు సచివాలయాన్ని కోడూరు బిట్-2లో క్లబ్ చేయాలని వారు కోరారు. టిడిపి మత్స్యకార నేతలు పామంజి దొర బాబు, భక్తాన్ని రామాం జనేయులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి : బిటిఎ

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలోని విఆర్ కోట, పెద్దపవని కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల్లో బిటిఎ సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న బిటిఎ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కల్లగుంట మోహనరావు మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కందుకూరు డివిజన్ కన్వీనర్ షేక్ అబ్దుల్లా ఐఆర్, పిఆర్‌సి, ఎపిజిఎల్‌ఐ బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. మండల అధ్యక్ష కార్యదర్శులు పూరిమిట్ల మాధవరావు, పర్రె వెంకట్రావు, రాష్ట్ర నాయ కులు దార్ల కోటేశ్వరరావు మాట్లాడారు. పాఠశాలలోనే ఉపాధ్యాయుల నుంచి సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేశారు.



మాట్లాడుతున్న బిటిఎ నాయకులు

నాగబాబుకు సన్మానం

నెల్లూరు : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ రాష్ట్ర భవిష్యత్తు కోసం కృషి చేస్తున్నారని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు పేర్కొన్నారు. గురువారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎంఎల్‌సి హరి ప్రసాద్ లను జనసేన పార్టీ జిల్లా సీనియర్ నేత నూనె మల్లికార్జున యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. జనసేన పార్టీ విజయం కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు ఈ సందర్భంగా నాగబాబు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన నాయకులు రవికుమార్, కష్ణారెడ్డి, నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

నిందితులు అరెస్టు

నెల్లూరు : జల్సాగా జీవనం చేయాలన్న ఆలోచనతో బద్వేల్, మర్రిపాడు, ఉదయగిరి తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో సీలింగ్ ఫ్యాన్స్, టివిలు, ప్రింటర్స్, మరికొన్ని విలువైన వస్తువులను చోరీకి పాల్పడి తప్పించుకొని తిరుగుతున్న వెంకటరత్నం, షేక్ మునీర్‌బాషా అనే ఇద్దరి నిందితులను పోలీసులు అరెస్టు చేశారని ఎఎస్‌పి సిహెచ్ సౌజన్య పేర్కొన్నారు. గురువారం నగరంలోని ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో చోరీలకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. నిందితుల్లో ఒకరు దుత్తలూరు మండలం రాచవారిపల్లి గ్రామానికి చెందిన వారని,మరొకరు ఒంగోలు జిల్లాకు చెందిన దండుపాళెం గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు.

నాదెండ్ల వెంకటసుబ్బారావు మృతి తీరని లోటు

ప్రజాశక్తి-కందుకూరు

అనారోగ్య సమస్యతో బాధపడుతూ మతిచెందిన కందుకూరు మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు, సీనియర్ నాయకులు నాదెండ్ల వెంకట సుబ్బారావు బుధవారం రాత్రి మృతిచెందారు. సుబ్బారావు మృతి బాధాకరమని మాజీ శాసన సభ్యులు పోతుల రామారావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన కోవూరు లోని సుబ్బారావు ఇంటికెళ్లి సుబ్బారావు భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వాళ్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కందు కూరు పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, కాకుటూరు గ్రామ పార్టీ అధ్యక్షులు ఇంటూరి వెంకటేశ్వర్లు, నాదెండ్ల శ్రీను, నాదెండ్ల రావణయ్య పాల్గొన్నారు.



వెంకట సుబ్బారావు భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న మాజీ ఎంఎల్‌ఎ 'పోతుల'

8న ప్రత్యేక విద్యుత్ అదాలత్

నెల్లూరు : ఎపి విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఈఆర్‌సి) ఆదేశాల మేరకు నెల్లూరు టౌన్ డివిజన్‌లో ఈనెల 8వ తేదీన సోమవారం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 వరకూ స్కాడా బిల్డింగ్, విద్యుత్ భవన్‌లో ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు నగర ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. సోమశేఖర్ రెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక అధ్యక్షులు వి .శ్రీనివాస ఆంజనేయ మూర్తి, రిటైర్డ్ జడ్జి , ఆర్థిక సభ్యులు కె. రామ్ మోహన్ రావు ,సాంకేతిక సభ్యులు యస్. యల్. అంజనీ కుమార్, స్వతంత్ర సభ్యులు జి. ఈశ్వరమ్మ పాల్గొంటారన్నారు.

'ప్రకాశం' ఎన్‌సిసి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు : జూన్ నెల 15 నుంచి గుంటూరు లోని కెఎల్ . యూనివర్సిటీలో డైరెక్టర్ జనరల్ (డి.జి) ఎన్.సి.సి ఆధ్వర్యంలో జరిగిన "ఎక్ భారత్- శ్రేష్ఠభారత్" (ఇబిఎస్‌బి) ఇంటిగ్రేషన్ క్యాంపునకు దేశంలోని ఏడు డైరెక్టరేట్స్ నుంచి 595 మంది ఎన్.సి.సి క్యాడెట్స్ పాల్గొన్నారు. గుంటూరు గ్రూప్ లో ఉన్న 34(ఎ) బెటాలియన్ ఎన్.సి.సి అండర్‌లో ఉన్న ప్రకాశం ఇంజినీరింగ్ విద్యార్థులు కె.ఆంజనేయులు, ఎ.రమేష్ పాల్గొని గుంటూరు గ్రూప్ కి ట్రోఫీ ని కైవసం చేయడంలో తమ ప్రతిభ ను చూపారు . డైరెక్ట్ జనరల్ ఎన్.సి.సి వారు ఈనెల 1వ తేదీ అనంతపురం లో నిర్వహించినా దల్ సైనిక (టిఎస్‌సి-ఐజిసి) ఇంటర్ గ్రూప్ కాంపిటీషన్ క్యాంప్‌న కు ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ఎన్.సి.సి క్యాటెడ్ కే.నరేంద్ర గుడారాల ఏర్పాటు, అత్యవసర పరిస్థితుల్లో ప్రాంతాల గుర్తింపు విభాగంలో ఎంపిక కావడం గర్వకారణమని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ కంచర్ల రామయ్య క్యాడెట్ల విజేతలను అభినందించారు .ప్రకాశం ఎన్.సి.సి నిర్వాహకులు, అకడమిక్ ఇన్‌ఛార్జి ఎస్.యన్. మీరావలి, ఎన్.సి.సి ఆఫీసర్లు షేక్. ఇమామ్ షా,సంతోష్ మాట్లాడుతూ తమ విద్యార్థులు వివిధ క్యాంప్‌లకు ఎంపిక కావడం గర్వకారణమన్నారు.



ఎన్‌సిసి విద్యార్థులు

ఎంఎల్‌ఎ 'ఇంటూరి' జన్మదినోత్సవ వేడుకలు



కందుకూరులో కేక్ కట్ చేస్తున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరులోని టిడిపి కార్యాలయంలో ఎంయల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, పార్టీ సీనియర్ నాయకులు పొడపాటి సుధాకర్ ముచ్చు శ్రీనివాసరావు కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, రాజకీయంగా మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో 150 మంది రోగులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కోవూరురోడ్డు లోని స్వర్ణస్వయంకషి మానసిక వికలాంగుల పాఠశాలలో కేక్ కట్ చేసి, విద్యార్థులకు భోజన ఏర్పాట్లు చేశారు. కందుకూరులోని స్కందపురి సోమేశ్వరాలయం సాయిబాబాగుడి, ఇంకా పలుప్రాంతాలలో అనాధలు, యాచకులకు భోజనప్యాకెట్లు అందించారు. కందుకూరు పట్టణం ఒకటవవార్డు జనార్ధన్ కాలనీ, ఎర్రగుంటపాలెం ప్రభుత్వ పాఠశాలలు, అంగన్ వాడీ స్కూల్లో స్థానిక టిడిపి నేతల ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వీట్లు పంచారు. తలతోటి మస్తాన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

వలేటివారిపాలెం : మండలంలోని టిడిపి కార్యాలయంలో ఇంటూరి నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, వలేటి వారి పాలెం టిడిపి నాయకులు కలిసి భారీ కేక్ కట్ చేసి ఎంఎల్ఎకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇంటూరి మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. వలేటి మధు సూదన్ కాకుమాని ఆంజ నేయులు గొర్రెపాటి మాధవ వలేటి నరసింహం నల్ల బూతుల హరికష్ణ పెగడ మోహన్ గుత్తా కొండయ్య సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - లింగసముద్రం : లింగసముద్రంలోని కోటయ్య సమాధి సెంటర్లో ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. గురువారం సాయంత్రం భారీ కేకే ఏర్పాటు చేశారు. మండల టిడిపి అధ్యక్షులు వేముల గోపాలరావు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. బాణ సంచా కాల్చి జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. గ్రామ పార్టీ అధ్యక్షులు గాలంకి ప్రసాద్, టిడిపి నాయకులు బింకం శేష య్య, బట్టర్ శెట్టి రమణయ్య, చిరుతోటి బాలకోటయ్య, నీలం బ్రహ్మారెడ్డి, కంటే మాల కొండయ్య, అర్ధాకుల చిన్న సత్యం, గనకనపల్లి బాల నారాయణ,బొజ్జ శ్రీనివాసులు, బొజ్జ అంజయ్య, గొర్రెపాటి చెంచురామయ్య, జంపాల శివ,బచ్చు మాల్యాద్రి పాల్గొన్నారు.

యార్రారెడ్డిపలెంలో..

ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలను గురువారం యర్రారెడ్డిపాలెం పార్టీ నాయకులు రాజారపు మాలకొండయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. లింగసముద్రం పంచాయతీలోని జంపాల వారి పాలెం వద్ద ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో చదువుకుంటున్న 215 మంది విద్యార్థులకు పుట్టినరోజు సందర్భంగా భోజనాలను ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం స్వయంగా గ్రామ టిడిపి అధ్యక్షులు ఉట్లపల్లి పెద్ద మాధవ, టిడిపి నాయకులు పాఠశాలకు వెళ్లి భోజనాలను అందజేశారు. రాత్రి 8 గంటల ప్రాంతంలో ఎర్రారెడ్డిపాలెం గ్రామంలో కేక్‌ను టిడిపి నాయకులు కట్ చేశారు. మండల తెలుగు యువత అధ్యక్షులు అడపా రంగయ్య , లింగసముద్రం జిల్లా పరిషత్ హై స్కూల్ లోను కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలోనూ సుమారు 700 మంది విద్యార్థులకు నాగేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. పెదపవనిలో గ్రామ టిడిపి అధ్యక్షులు గొర్రెపాటి సాంబయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.



లింగసముద్రంలో కేక్ కట్ చేస్తున్న వేముల గోపాల్‌రావు



లింగసముద్రం మండలం, యర్రారెడ్డిపాలెంలో..

సీతారావమ్మకు నివాళి

ప్రజాశక్తి-కందుకూరు : ఐద్వా నాయకురాలు ముప్వా సీతారామమ్మ వర్ధంతి సభ స్థానిక సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గురువారం జరిగినది. ఈ సభ మహిళా సంఘం పట్టణ కార్యదర్శి ఎస్‌కె మల్లీకా అధ్యక్షతన జరిగింది. ఐద్వా నాయకురాలు ఎస్‌కె మున్వర్ సుల్తానా మాట్లాడుతూ పట్టణంలో మహిళా సంఘాన్ని ఆరంభించడంలో సీతారామమ్మ కీలక భూమిక పోషించారన్నారు. ఈ సందర్భంగా ఓ రమణమ్మ సీతారావమ్మ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం సీతారావమ్మ చేసిన కృషి గురించి వక్తలు మాట్లాడారు. సిపిఎం సీనియర్ నాయకులు డాక్టర్ ముప్వా కొండయ్య ,ముప్పరాజు కోటయ్య మాట్లాడారు. కందుకూరు పట్టణంలో సిపిఎం, ప్రజాసంఘాల ఏర్పాటు గురించి గతంలో అనేకమంది కార్యకర్తల కృషి గురించి మాట్లాడారు. ముప్ప రాజు కోటయ్య ,జి వెంకటేశ్వర్లు , జీవీ వి కుమార్ ,ఎస్ ఎ గౌస్, డి రామ్మూర్తి , మహిళా నాయకులు ఎస్కే అస్మ ,ధనలక్ష్మి , సిఐటియు నాయకులు టి వెంకట్రావు, బి శీను ,ఏ అనురాధ ,మస్తానమ్మ ,సిఐటియు, సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు. సిపిఎం మాజీ కౌన్సిలర్ నాదెండ్ల కోటేశ్వరావు, ముప్వా సీతారామమ్మకి నివాళులు అర్పించారు.



నివాళి అర్పిస్తున్న నాయకులు

జాతీయ స్థాయి క్రీడల్లో రాణించిన హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్

ప్రజాశక్తి-కందుకూరు : జాతీయ స్థాయిలో జరిగిన పోటీలలో కందుకూరు రూరల్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ సాధించారు. జూన్ 24 నుంచి అస్సాంలో జరిగిన 9వ ఆల్ ఇండియా పోలీస్ జూడో క్లస్టర్ చాంఫియన్‌లో పాల్గొన్న రాజశేఖర్ పెంచాక్ శిలాట్ గేమ్‌లో రాణించారు. ఫైనల్ వరకు చేరుకొని ఫైనల్లో రాజస్థాన్ క్రీడాకారుడు చేతిలో ఓటమి చెందినప్పటికీ సిల్వర్ మెడల్ తో ద్వితీయ స్థానాన్ని సాధించారు. ఒక అడుగు దూరంలో గోల్డ్ మెడలను చేజార్చుకున్న రాజశేఖర్ అద్భుతమైన ఆట తీరు కనబరిచి అందరి చేత మన్ననలు అందుకున్నారు. ఆల్ ఇండియా స్థాయిలో జరిగిన ఈ పోటీలలో రాజశేఖర్ పాల్గొనేందుకు గత కొన్ని సంవత్సరాలు నుండి శిక్షణ తీసుకుంటూ ఉన్నారు.పలు సందర్భాలలో పోటీల్లో పాల్గొని రాణించిన రాజశేఖర్ పై అధికారుల దష్టిలో పడ్డారు. జాతీయ స్థాయిలో పాల్గొని ప్రతిభ కనబరచాలని పట్టుదలతో పోటీలలో పాల్గొని విజయం సాధించారు. ఇతనితో పాటు రాష్ట్రం తరపున పాల్గొన్న వారిలో మరో 9 మందికి మెడల్స్ రావడం జరిగింది వీరందరిని రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు ఇతర పోలీస్ ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.



కానిస్టేబుల్ రాజశేఖర్‌ను అభినందిస్తున్న డిజిపి ద్వారకా తిరుమలరావు



రాజశేఖర్

ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక 25వ డివిజన్ పరిధిలోని బుజబుజనెల్లూరు ప్రాంతంలో విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ 13 మంది సభ్యులతో ఎన్నిక అయింది. గురువారం బుజబుజనెల్లూరు ప్రాంతంలో నిర్వహించిన సమా వేశంలో ఈ ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. అధ్యక్ష, కార్యదర్శులుగా ఎస్‌కె ఫిరోజ్, జి. సుబ్రహ్మణ్యంలను ఎన్నిక చేశారు. నూతనంగా ఎన్నికైన కమిటి సభ్యులు మాట్లాడుతూ విద్యార్థి సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. అదే సమయంలో స్థానిక సమస్యల పరిష్కారానికి డివైఎఫ్ఐ, వామపక్ష పార్టీలు నిర్వహించే పోరాటాలకు ఎస్ఎఫ్ఐ కమిటీ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్, రోడ్ మార్జిన్ రూరల్ అధ్యక్షులు ఏ మోహన్ 25వ డివిజన్ శాఖ కార్యదర్శి కష్ణమూర్తి తిరుపాలు పాల్గొన్నారు.



విద్యా సామగ్రి పంపిణీ


ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ఎంపిపి కొత్తపాలెం పాఠశాల విద్యార్థులకు యల్ఐసి ఏజెంట్ తల్లపనేని వెంకటేశ్వర్లు తండ్రి పాపయ్య దాతత్వంతో 99 మంది పేద విద్యార్థులకు , ఉచిత నోటు పుస్తకాలు, పలకలు, పెన్సిళ్లు, ఎక్కాల పుస్తకాలను అందజేశారు. కందుకూరు డిప్యూడి డిఇఒ ప్రసాద్ రావు, దాతల చేతులు మీదుగా వాటిని అందజేశారు. వారికి పాఠశాల సిబ్బంది , చిరు సత్కారంతో హదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

యువకుడి దారుణ హత్య

ప్రజాశక్తి-నెల్లూరు : రామకోటయ్యనగర్ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు నీతురాజ్ (23) అనే యువకుడిపై కత్తులతో దాడికి పాల్పడి, గొంతు కోసి దారుణంగా హత్య చేశారు. గురువారం పట్టపగలే ఈ దారుణమైన ఘటన చోటు చేసుకోవడం చుట్టు ప్రక్కల ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేసింది. స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఐదో నగర సిఐ వెంకటనారాయణ తన సిబ్బందితో ఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకున్నారు. పోలీసుల విచారణలో మృతుడు రామకోటయ్య నగర్ ప్రాంతంలోని సుజా తరావు కాంప్లెక్స్‌కు చెందిన యువకుడిగా గుర్తించారు. ఈ ఘటనలో ఐదుగురు పాల్గొన్నట్లు పేర్కొన్నారు. గత ఏడాది చందు అనే యువకుడిపై చోటు చేసుకున్న దాడిలో నిందితుడుగా ఉన్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో గుర్తించినట్లు సమాచారం. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నీతురాజ్ మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిజిహెచ్‌కి తరలించారు.

అవినీతి రహిత నాయకుడిగా బతుకుతా..

ప్రజాశక్తి-కావలి:అవినీతి రహిత నాయకుడిగా బతుకుతానని, పాలన అందిస్తానని కావలి ఎమ్మెల్యే కావ్యకృష్ణారెడ్డి రంగా విగ్రహం సాక్షిగా తెలిపారు.గురువారం వంగవీటి మోహన రంగా 77వ జయంతి సందర్భంగా రంగావిగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ కన్వీనర్, దేవరకొండ శ్రీనివాసరావు కావలి పట్టణంలోని రైతు బజార్ ఎదుట ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని నివాళులర్పించారు. ముందుగా రంగా విగ్రహ కమిటీ ఏర్పాటు చేస్తున్న విగ్రహ ఏర్పాటు పనులను ఆయన పరిశీలించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పరితపించిన వ్యక్తి వంగవీటి మోహనరంగా అని తెలిపారు. నాయకునికి కీర్తి డబ్బు, పదవులతో రాదని, పేదలను అక్కున చేర్చుకుంటే వస్తుందని తెలియజేసిన వ్యక్తి మోహన రంగా అని అన్నారు.కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు గుత్తికొండ కిషోర్ బాబు, నాయుడు రాం ప్రసాద్, పోతుగంటి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి

బాలికలకు హాస్టల్ వసతులు కల్పించాలి

ప్రజాశక్తి-కావలి:బడుగు వర్గాల బాలికలకు హాస్టల్ వసతులు కల్పించాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి కోరారు. గురువారం ఆర్‌డిఒ కార్యాలయంలో బడుగు వర్గాల బాలికలకోసం కలిసి ఆర్‌డిఒ వి. కే. శీనా నాయక్‌కి వినతిపత్రం అందజేశారు. దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటి నుంచి దళిత గిరిజన వెనుకబడ్డ బడుగు వర్గాల బాలికలకు సంక్షేమ హాస్టళ్లలో సీట్లు లేక అల్లాడిపోతున్నారని తెలిపారు. తల్లిదండ్రులు తమ బిడ్డలను దూర ప్రాంతాలలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు పంపించలేక అవస్థలు తల్లిదండ్రులు ఎంతోవేదనకు గురవుతున్నారని తెలిపారు. గత వైఎస్ఆర్ ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. అల్లూరు లాంటి వెనుక బడిన ప్రాంతంలో కూడా బాలికల హాస్టళ్లు లేక పోవడం అన్యాయం అన్నారు. సాంఘిక సంక్షేమ సర్వ శిక్ష అభియాన్ అధికారులు పిల్లల హాస్టళ్ళ చుట్టు వందల మంది తిరుగు తుంటే పట్టించు కోవడంలేదన్నారు.తమబిడ్డలు వస్తున్నారా? లేదా? అని చూసుకుంటున్నారే! తప్ప సీట్లు సర్దుబాటుచేయడం లేదన్నారు. తిప్ప వద్ద ఉన్న గురుకుల పాఠశాల వద్దకు వందలమంది వచ్చినా తెలుసుకొనే అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. పట్టించుకోకపోగా పిల్లల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. జిల్లా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఈవిషయమై సోమవారం కలెక్టర్ దృష్టికి తీసుకొని పోయి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సత్యాహజరత్తయ్య, శ్రీనివాసులు, జరుగుమల్లి విజయరత్నం పాల్గొన్నారు.


ఆర్‌డిఒకు వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

ఘనంగా డిఆర్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-కావలి:జవహర్ భారతి డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం ఆధ్వర్యంలో గురువారం కావలి తథాగతుడు, విశ్వోదయ విద్యా సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్. దొడ్ల రామచంద్రారెడ్డి (డి.ఆర్.)96వ జయంతి వేడుకలు కళాశాల రజతంగా ఉద్యానవనంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో మొదటగా విశ్వోదయ రెక్టర్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డి, ఆయన సతీమణి ఆదిలక్ష్మీలు డి.ఆర్. స్తూపానికి నివాళులు అర్పించారు. తరువాతమాట్లాడుతూ డి.ఆర్.తన జీవితాంతం విశ్వోదయ కోసం, పేద ప్రజల అభ్యున్నతి కోసమే కృషి చేశారని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ డి.ఆర్. నిబద్ధతను,అంకితభావాన్ని గురించి వివరించారు.సెల్ఫ్ ఫైనాన్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. మాల్యాద్రి మాట్లాడుతూ పేద ప్రజలు విద్యావంతులయ్యారంటే, అందుకు జవహర్ భారతి కళాశాలయే కారణమన్నారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ రెడ్డి కళాశాలలోని కంటింజెంట్ ఉద్యోగులందరికి దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపక సంఘం ప్రెసిడెంట్ వి.శాలాక్షి, సెక్రటరీ డి. వెంకట్రావు, అధ్యాపకులు, అధ్యాపకేతరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజిహెచ్. స్కూల్లో

విశ్వోదయ బాలుర పాఠశాలలో హెచ్.ఎం.జి . కల్యాణి అధ్యక్షతన విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాలలో 'విశ్వోదయ రూపశిల్పి, డి.ఆర్. ' 96 వ జయంతి ఘనంగా జరిగింది . పాఠశాల విశ్రాంతప్రధానోపాధ్యాయుని.సి.శారద ముఖ్య అతిథిగా , వక్తగా పాల్గొన్నారు.ముందుగా డి ఆర్.చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జి. కల్యాణి, శ్రీహరి, శ్రీనివాసులు రెడ్డి, శివకుమార్ రెడ్డి, షరీఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎను కలిసిన సార్డ్స్ సేవా సంస్థ

ప్రజాశక్తి-కావలి:కావలి లోని సార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ, ఏపీ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ తరఫున ఉద్యోగులు గురువారం కావలి ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డిని గౌరవ పూర్వకంగా కలిసి, శుభా కాంక్షలు తెలిపారు. సార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అందించే సేవల గురించి, ఎంఎల్ఎకు వివరించారు. అందుకు స్పందించిన ఆయన తన సహాయ, సహ కారాలు సార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థకు ఎల్లప్పుడూ ఉంటాయని, తెలిపారు.

ప్రజాశక్తి-కావలి

కావలి ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డిని ఆయన కార్యాలయంలో వివిధ స్వచ్ఛంద సంస్థలు, గౌరవ అధ్యక్షులు షేక్. ఖాదర్ బాషా ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛందసంస్థల నిర్వాహకులు, మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు, సమస్యలు, గురించి, పరిష్కరించుటకు, తన వంతు సహాయ, సహకారాలు, ఎల్లప్పుడు ఉంటాయని తెలియజేశారు. గౌరవ అధ్యక్షులు బాషా మాట్లాడుతూ గౌరవ శాసనసభ్యులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను సంతోషంగా, పరిచయం చేసుకునే తగు రీతిలో స్పందించినందుకు హృదయ పూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో, వివిధ స్వచ్ఛంద సంస్థల, గౌరవ అధ్యక్షులు, ఖాదర్ బాషా, ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షులు, షేక్ ఖాదర్‌బీ, మొఘల్ సలీం బేగ్, రత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

శకునాలపల్లిలో ప్రత్యేక డ్రైవ్

ప్రజాశక్తి-ఉదయగిరి:శకునాలపల్లి పంచాయతీలో మౌలిక వసతుల పరిష్కారంకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు కార్యదర్శి కరిముల్లా పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని శకునాలపల్లి పంచాయతీలో స్పాట్ డయోదయం ప్రజలకుండా గ్రామాల్లో ప్రత్యేక డ్రైవ్ చేపట్టి పిట్ ట్యాంకులు, ఫైప్ లైన్ లీకులను మరమ్మతులు ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి పూట విష కీటకాలు, జీవులు ఉంటాయన్నారు. ప్రజలు ఇబ్బంది పడకుండా సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర రెడ్డి సూచన మేరకు వీధి దీపాల ఏర్పాటు కూడా పూర్తిగా చేసినట్లు కార్యదర్శి కరిముల్లా తెలిపారు. గ్రామ పంచాయతీ లోని అన్ని గ్రామాల్లో వీధి దీపాలు మరమ్మతులు పూర్తి చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ షరీఫ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సాయుధ దళాల విరాళాలు సేకరణ

ప్రజాశక్తి-ఉదయగిరి:సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి విరాళాలు సేకరిస్తున్న మండల విద్యాశాఖ అధికారి 2 తోట శ్రీనివాసులు. గురువారం స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దళితవాడ పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి సంబంధించిన హుండీలను ప్రధానోపాధ్యాయులకు అందిస్తూ మాజీ సైనికుల వారి కుటుంబాల సహాయార్థం విద్యార్థులు ఉపాధ్యాయులు హుండీలో విరాళాలు విరివిగా వేయమని కోరారు. ఈ సందర్భంగా ఆయన అన్ని తరగతుల విద్యార్థుల పఠన అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, నైపుణ్యాలు వారి తరగతి స్థాయికి తగ్గట్టుగా ఉన్నాయని, విద్యార్థుల నమోదు, హాజరు శాతాన్ని పెంచాలని ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం విద్యార్థులు ఎవరికైనా సదరం సర్టిఫికెట్ లేకపోతే ఆన్‌లైన్ లో ఉచిత ద్వారా సర్టిఫికెట్లు ఇప్పించే విధంగా చూడాలని ఐఆర్‌టీలకు ఉపాధ్యాయులకు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆటో ఢీకొనడంతో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-మర్రిపాడు:మండలం డీసీ పల్లి వద్ద నెల్లూరు ముంబై జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదం జరిగింది. [illegible] ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి.108 వాహనంలో ఆత్మకూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యం

ప్రజాశక్తి-కోవూరు

నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా పనిచేయడమే తమ లక్ష్యమని కోవూరు నియోజకవర్గ ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఇనమడుగులో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రోగులకు అందిస్తున్న వైద్య సంబంధ విషయాలపై స్థానిక వైద్య సిబ్బందితో చర్చించారు. పరీక్షలకు సంబంధించి ల్యాబ్ టెక్నీషియన్ను అడిగి వివరాలు ఆరా తీశారు. ఇనమడుగు పిహెచ్‌సిలో అందిస్తున్న వైద్య సేవలు, సిబ్బంది వ్యవహార శైలి గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు.అన్ని విభాగాలను పరిశీలించి వసతులు, సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రోగులను పరామర్శించి వారికి పండ్లు అందించారు. ఆరోగ్య వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ... నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా పనిచేయడమే తమ లక్ష్యమ న్నారు. ప్రస్తుతం కోవూరు మండలంలో 80 వేలమంది ఉండగా.. వాళ్లకు కేవలం ఒక పీహెచ్‌సీ మాత్రమే ఉందన్నారు. తప్పకుండా ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రెండో పిహెచ్‌సి ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు పేదలే వస్తుంటారని, వారి పట్ల ప్రేమగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. వైద్యారోగ్యం పై ప్రభుత్వం వేల కోట్లు వెచ్చిస్తోందని, అవి సద్వినియోగం అయ్యేలా బాధ్యతాయుతంగా పని చేయాలని ఆదేశించారు. ఇనమడుగు పిహెచ్‌సిలో స్థానిక డాక్టర్లు ఆమె దృష్టికి తెచ్చిన సమస్యలపై స్పందిస్తూ మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తానన్నారు. దేశంలోనే ప్రతిష్టాత్మక నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్ గుర్తింపు సాధించిన విడవలూరు మండలంలోని రామతీర్థం పిహెచ్‌సిని ఆదర్శంగా తీసుకొని ఉత్తమ ప్రమాణాలతో వైద్య సేవలు అందించాలని సూచించారు. స్థానిక సర్పంచ్ తదితర ప్రజా ప్రతినిధులు సైతం తరచూ ఆసుపత్రిని సందర్శించి ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించేందుకు చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారి నిరంజన్, సిబ్బంది, ఆశ వర్కర్లు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, ఎంపీపీ పార్వతి, మండల కన్వీనర్ ఇంతా మల్లారెడ్డి, టిడిపి నాయకులు తిరుమూరు అశోక్ రెడ్డి, లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, ఎంపీటీసీ యద్దనపూడి నాగరాజు, ఇనముడు ఎంపిటిసి కొల్లారెడ్డిసునీల్ రెడ్డి, కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఆస్పత్రిలో రోగిని పరామర్శిస్తున్న ఎంఎల్ఎ

పలుచోట్ల బంద్ విజయవంతం


ఆత్మకూరులో


ఇందుకూరుపేటలో

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్‌లో భాగంగా గురువారం పట్టణం లోని ఎస్ఎఫ్ఐ ఆత్మకూరు కార్యదర్శి చక్రి, అధ్యక్షులు కదల బాషా ఆధ్వర్యంలో బంద్ ప్రశాంతంగా నిర్వహించారు. ఉదయం పాఠశాలలకు వెళ్లి హెచ్ఎంల తో మాట్లాడి పాఠశాలలో మూయించారు . అనంతరం చక్రి మాట్లాడుతూ ఇటీవల నెట్, నీట్ పరీక్షలు రాసి, నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వాలి. పి.హెచ్.డి అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షల నిర్వ హణను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగిం చాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలను వెంటనే పరిష్కరించాలని, నీట్ పరీక్షను రద్దుచేసి విద్యార్థులు అందరికీ న్యాయం చేకూర్చేలా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని ఎస్ఎఫ్ఐ, వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త బంద్‌లో విద్యాసంస్థలకు బంద్ కు పిలుపు నిచ్చారు. బంద్‌లో ఎస్ఎఫ్ఐ నాయకులు టి.ప్రశాంత్, బాలాజీ, నివాస్, హరీష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి

కేజీ నుంచి పిజి వరకు చేపట్టిన దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతమైనట్లు ఎస్ఎఫ్ఐ నాయకులు పేర్కొన్నారు. గురువారం పట్టణంలో ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలు స్వచ్ఛందంగా సహరించడంతో బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ అసమర్థ ఎన్‌టిఎను రద్దు చెసి కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలన్నారు.ఇటీవల నెట్, నీట్ పరీక్షలు రాసి, నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలన్నారు.

పి.హెచ్.డి అడ్మిషన్ లు కోసం ఇటీవల ఆమోదాన్ని తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాల న్నారు. పాఠశాలల మూసివేతను ఆపి కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షల నిర్వహణను రాష్ట్ర ప్రభు త్వానికి అప్పగించాలని విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేశామన్నారు.

ఉపాధి బకాయిలు వెంటనే విడుదల చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలోని మురగళ్ల గ్రామంలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంటా లక్ష్మీపతి పని ప్రదేశాలకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. కూలీలు ఉపాధి పనుల్లో ఎదుర్కొంటున్న ఇబ్బందులను వారి దృష్టికి తీసుకొచ్చారు. ఉపాధి పనులు రెండు నెలలుగా చేస్తున్న కూలీలకు కూలి డబ్బులు వేయలేదని తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ పనులు లేక కూలీలు ఇబ్బం దులు పడుతూ కూలీలకు ఆసరాగా ఉన్నటువంటి ఉపాధి హామీ పనికెళ్తే ఉపాధి హామీ పనుల్లో కూడా నెలలు తరబడి కూలి డబ్బులు బకాయిలు ఉన్నాయన్నారు. మండలాల్లో అనేక గ్రామాల్లో నెలల తరబడి కూలీల బకాయిలు ఉన్నాయన్నారు. వెంటనే కూలీల బకాయిలు విడుదల చేసి కూలీల అకౌంట్లు వేయాలన్నారు. తక్షణమే ఉపాది హామీ అధికారులు స్పందించి ఆ దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పోలిపోగు వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ నాయకులు పెంచలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ నాయకులు నాయకులు తోడేటి రఘురాం, పాల్గొన్నారు


మాట్లాడుతున్న వ్యకాస జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య

పలుచోట్ల ఘనంగా 'అల్లూరి' జయంతి

ప్రజాశక్తి-ఉదయగిరి:మేకపాటి గౌతంరెడ్డి వ్యవసాయ కళాశాలలో అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా కళాశాల ఆసోసియేట్ డీన్ డాక్టర్ జి కృష్ణారెడ్డి ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. గురువారం స్థానిక ఆచార్య ఎన్ జిరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మేకపాటి గౌతంరెడ్డి వ్యవసాయ కళాశాల లోని జరుగు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. భారత స్వాతంత్ర సంగ్రామంలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వతంత్ర పోరాటంలో ఒక ప్రత్యేక అధ్యాయం అగ్గిపిడుగు, మన్నెం విప్లవ వీరుడు, తెలుగుజాతి పౌరుషాన్ని ప్రపంచానికి చాటిన వీర కిశోరం మన అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు.కార్యక్రమం జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్ జి. రమేష్ , ప్రొఫెసర్లు డాక్టర్ గోపికృష్ణ, డాక్టర్ పాల్, డాక్టర్ సునీత, డాక్టర్ కిషన్, డాక్టర్ నారాయణ స్వామి, డాక్టర్ బాలచందర్, బోధ నేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.


ఉదయగిరిలో

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: మండలంలోని పల్లిపాడు పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు, మహాత్మా గాంధి, పొనక కనకమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రశాంతి రెడ్డి మాట్లాడారు.కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర చౌదరి, చెంచుకిషోర్ బాబు, గుడి హరికుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా వేడుకలను కళాశాల సిబ్బంది విద్యార్థులు ఘనంగా నిర్వహించారు.మొదట కాలేజీ ప్రాంగణంలో అల్లూరి.సీతారామరాజు చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలితో నివాళులు చేసి వారి సేవలను కీర్తించారు.. కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి కే. వాణి మాట్లాడారు.కార్యక్రమంలో కాలేజ్ కి చెందిన అధ్యాపక బందం లక్ష్మణ రెడ్డి, శ్రీహరి, షేక్ అహ్మద్ మొహిద్దిన్, షేక్. షఫీ అహ్మద్, వై. మెర్సీ, వేణుగోపాల్ రెడ్డి, వెంకట్రావు, నరసింహ, జాన్, సుధీర్ బాబు, శిరీష, నిర్మల, ప్రతాప్ రెడ్డి కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి.:మన్యం వీరుడు, విప్లవ జ్యోతి స్వాతంత్ర్య సమర యోధుడు, అల్లూరి సీతారామ రాజు ప్రజలకు స్ఫూర్తి దాయకమని లోక్ ఆధాలత్ సభ్యులు ఎం. మాలకొండా రెడ్డి పేర్కొన్నారు. గురువారం ముసునూరు ఆంధ్ర ప్రదేశ్ గిరిజన గురుకుల బాలికల పాఠశాల ఆవరణలో విప్లవజ్యోతి 127వ జయంతిని నిర్వహించారు. మాలకొండారెడ్డి మాట్లాడారు. కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ సుజాత అల్లూరి చిత్ర పటానికి పూలమాలేసి నివాళులర్పించారు.



కావలిలో చిత్రపటానికి నివాళర్పిస్తున్న

దేవరాల కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-బిట్రగుంట.ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ పాఠశాలలో బస్సు క్లీనర్ పనిచేస్తున్న ఇటీవల బస్సు యాక్సిడెంట్‌లో మరణించిన దేవరాల చిన్న కొండయ్య కుటుంబ సభ్యులను కావలి మాజీ శాసనసభ్యులు ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ పాఠశాల కరస్పాండెంట్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి బోగోలు పంచాయితీ గొల్లపాలెంలోని వారి నివాసానికి వెళ్లి గురువారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేవరాల చిన్న కొండయ్య మరణం వారి కుటుంబ సభ్యులకు తీరనిలోటని, వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఆయనతో మండల అధ్యక్షుడు మద్దిబోయిన వీర రఘు, రమణయ్య, శీను, సుందర్ రాజ్,



మాజీ సిఎం రోశయ్య జయంతి వేడుకలు

ప్రజాశక్తి-కావలి:శ్రీ వాసవి మాత ముద్దు బిడ్డ, ఆర్య వైశ్య దిగ్గజం, మాజీ ముఖ్య మంత్రి వర్యులు, మాజీ గవర్నర్ " కొణిజేటి రోశయ్య" 91వ జయంతి సందర్భంగా కావలి పొట్టి శ్రీరాములు సెంటర్ లో గురువారం కొణి జేటి రోశయ్య చిత్ర పటానికి పూలమాలేసి నివాళులర్పించారు. కావలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి రమేష్, తదితరు మాట్లాడుతూ రోశయ్య సేవలు కొనియాడారు.

కారు బోల్తా ఎంఇఒకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-వరికుంటపాడు :వరికుంటపాడు నుంచి ప్రకాశం జిల్లా కనిగిరికి వెళ్తుండగా రావిగుంట పల్లి సమీపంలో జాతీయ రహదారిపై అదుపు తప్పి కారు బోల్తా పడింది. దీంతో విద్యా శాఖా ధికారి షాహుద్దీన్‌కి తీవ్ర గాయలయ్యాయి. చికిత్స నిమిత్తం కనిగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ముగిసిన ఉపాధి ఆడిట్

ప్రజాశక్తి-అనంతసాగరం: మండలంలో ఈనెల 27 నుంచి ప్రారంభమైన జాతీయ ఉపాధి ఉపాధి ఆడిట్ గ్రామసభలు గురువారం ముగి శాయి. ఈ సందర్భంగా గురువారం మంగు పల్లి, బెడుసు పల్లె గ్రామాలలో ఉపాధి ఆడిట్ గ్రామ సభలు జరిగాయి. డిఆర్‌పిలు గ్రామంలో జరిగిన జాతీయ ఉపాధి హామీ వివరాలను చదివి వినిపిం చారు. అభ్యం తరాలు ఉంటే వినతి పత్రంలో రూపంలో అందజేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎపిఒ దయాసాగర్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

సోమశిలలో ఆధార్ క్యాంప్

ప్రజాశక్తి-అనంతసాగరం

సోమశిల గ్రామంలో హిల్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం ఐటీడీఏ ఆధ్వర్యంలో ఆధార్ క్యాంప్ జరిగింది. ఈ సందర్భంగా ఎన్రోల్మెంట్, ఫోన్ లింక్, అడ్రస్ మార్పు పై 50 మంది ఆధార్ నమోదు చేసుకున్నారు. శుక్రవారం ఆధార్ క్యాంప్ జరుగుతుందని కార్యనిర్వహకులు సురేంద్ర పేర్కొన్నారు.

వంగవీటి రంగా జయంతి

ప్రజాశక్తి-సంగం:స్థానిక బస్టాండ్ సెంటర్లో జనసేన నాయకులు కీర్తిశేషులు వంగవీటి మోహన్ రంగ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్ పాల్గొని వంగవీటి మోహనరంగా చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి.. స్థానిక పి హెచ్ సి లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పసుపులేటి దినేష్, తోటా భాస్కర్, మావిళ్ల ఆనంద్, సతీష్, బండి అనీల్, మధన్ తదితరులు పాల్గొన్నారు.

గుండె పోటుతో ఉద్యోగి మృతి

ప్రజాశక్తి-కోవూరు: కోవూరు విద్యుత్ శాఖలో యుడిసి క్లర్క్‌గా పనిచేస్తున్న చింతల దిలీప్ కుమార్(39) గురువారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతిచెందారు. ఆయన బుచ్చిరెడ్డిపాలెం మండలం, అంబేద్కర్ నగర్లో నివాసం ఉంటున్నారు. ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.



ఫాగింగ్ యంత్రం ఏర్పాటు చేస్తాం

ప్రజాశక్తి-అనంతసాగరం: మండలంలోని సోమశిల గ్రామంలో దోమల బెడద ఎక్కువగా ఉందని గ్రామ ప్రజలు తన దృష్టికి తీసుకుని వచ్చారని సోమశిల శివాలయం వంశపార ధర్మకర్త ఉప్పల సోమసుందర మూర్తి, ఉప్పల విజయ్ కుమార్ కుమారుడు ఉప్పల సుమంత్ పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామా భివృద్ధి పోషించడంలో తన సహకారం ఉంటుందని దోమలు నివారణకు ఫాగింగ్ యంత్రాన్ని పంచాయతీకి ఏర్పాటు చేస్తానన్నారు. సుమంత్ నిర్ణయంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

భూ గర్భ జలాల పనులు పెంపు పరిశీలన

ప్రజాశక్తి-వరికుంటపాడు:మండలంలోని రామాపురం,తూర్పుచెన్న%శీ% పల్లి గ్రామా పంచాయితీ లలో కేంద్ర బందం, కేంద్ర జల శక్తి జాయింట్ సెక్రటరీ సచిత్ర కుమార్ ఉపాధి హామీ పథకం ద్వారా చేసిన భూగర్భ జలాల పెంపు పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువ నీరు నిల్వ చేసి ఆ నీరును రైతులకు సద్వినియోగం ఉపయోగపడేలా చూడడమే జల జీవన్ మిషన్ ముఖ్య ఉద్దేశం అన్నారు.ఎక్కడికి అక్కడే వర్షపు నీరును ఒడిసి పెట్టాలి అన్నారు.ఈ కార్యక్రమంలో పిడి శ్రీనివాసులు, ప్రత్యేక అధికా రులు లక్ష్మి నారాయణ, లోకేష్, అడిషనల్ పిడి విజయలక్ష్మి, ఎంపిడిఓ కష్ణ కుమారి, ఏపిడి గాయత్రి, మదుల, శంకర్ నారాయణ, ఎపిఓ అజం ఖాన్, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, టిపి హజరత్, మూర్తి, ఏడుకొండలు, తదితరులు ఉన్నారు.



పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :ఎల్ఐసి 74వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆత్మకూరు ఎల్ఐసి యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో సుమారు ఇన్ పేషెంట్లకు 150 మందికి పైగా బెడ్స్, ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్యశాల ఆర్ఎం ఉషా సుందరి, ఎల్ఐసి ఎస్‌బి ఎం. మెహర్ కుమార్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ఎం ఉషా సుందరి మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలోని ఎల్ఐసి మంచి లాభాలతోనే కాక పాలసీదారుల సేవలో ముందు ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎల్ఐసి ఏబీఎన్ శివ కుమార్, బ్రాంచ్ కార్యదర్శి శ్యాం ప్రభాకర్, యూనియన్ అధ్యక్షులు ఎస్ ప్రవీణ, జాయింట్ సెక్రటరీ టి. రమేష్, కార్యవర్గ సభ్యులు ఎం. రమాదేవి, పి. సీనయ్య, సాయి తేజ, బ్రాంచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనరల్ సెక్రటరీకి వినతి

ప్రజాశక్తి-బిట్రగుంట: విజయవాడ డివిజన్ పరిధిలోని బిట్రగుంట ఖాళీగా ఉన్న రైల్వే స్థలంలో రైల్వే కర్మాగారాన్ని నిర్మిస్తే బిట్రగుంట రైల్వే పరంగా అభివృద్ధి చెందుతుందని బోగోలు మండల సిఐటియు కార్యదర్శి చల్లా నరహరి, బోగోలు బిజెపి మండల అధ్యక్షుడు నూకసాని శ్రీనివాసులు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి గురువారం ఢిల్లీలోని ఎన్ఎఫ్ఐ, ఆర్ జనరల్ సెక్రటరీ డాక్టర్ మర్రి రాఘవయ్యను కలిసి వారికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మండల సిఐటియు కార్యదర్శి చల్ల నరహరి మండలాధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో తొలగించిన రైల్వే రిజర్వేషన్ కౌంటర్‌ను వెంటనే పునరుద్ధరించి ప్రారంభించాలన్నారు. ఈ సందర్భంగా జనరల్ సెక్రటరీ డాక్టర్ మర్రి రాఘవయ్య, బిట్రగుంట అభివృద్ధిపై సానుకూలంగా స్పందించారని తెలిపారు.



కలెక్టర్‌ను కలిసిన రెవెన్యూ అధికారులు

ప్రజాశక్తి-నెల్లూరు:కలెక్టరుగా బాధ్యతలు స్వీకరించిన గౌరవ ఒ.ఆనంద్‌ను గురువారం కలెక్టరు కార్యాలయంలో ఎపి గ్రామ రెవెన్యూ అధికారులు సంఘం జిల్లా కమిటీ మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా నూతన జాయింట్ కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పంట అశోక్ కుమార్ రెడ్డి, కార్యదర్శి డివి రమణయ్య, గ్రామ రెవెన్యూ అధికారులు రవి, శేఖర్, విష్ణు, గున్నయ్య, శ్రీహరి, వేణు గోపాల్, రాజేశ్వరి, స్రవంతి, జగదీష్, చిరంజీవి, ఏడుకొండలు, సురేష్, ధనయ్య, మీరయ్య, అజయ్, లక్ష్మినారాయణ, కృష్ణా రావు, గంగాధర్ పాల్గొన్నారు.

చెరువులోచేపల వేట నిషేధం

ప్రజాశక్తి-అనంతసాగరం:స్థానిక చెరువులో చేపల వేట నిషేధిస్తున్నట్లు మత్స్యశాఖ సంచాలకులు శ్రీనివాసరావు గురువారం తెలిపారు. చెరువు పరిధిలో అక్రమంగా చేపల వేట కొనసాగిస్తున్నట్లు తమ దృష్టికి రావడంతో ఆ ప్రదేశానికి వెళ్లి అనంతసాగరం పోలీసులు సహాయంతో గుడారాలను తొలగించామని తెలిపారు. అనంతసాగరం చెరువు పైలెట్ ప్రాజెక్టు ఎంపిక కావడంతో చేపల వేట నిషేధిస్తున్నట్లు తెలిపారు. చేపల వేట అక్రమంగా కొనసాగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

1.40 కోట్ల సొసైటీ నిధులు బూడిదలో పోసిన పన్నీరు

ప్రజాశక్తి-కోవూరు:మండలంలోని వివిధ గ్రామాల్లో 1.40 కోట్ల నాబార్డ్ నిధులతో చేపట్టిన నాలుగు సహకార సొసైటీ గోదాములు నాసిరకంగా నిర్మించడంతో చెర్లోపాలెం వేగూరు పోతిరెడ్డి పాలెం. గ్రామాల్లో నిర్మించిన ఈ నాలుగు గోదాములను. గురువారం కావలి డిఆర్. కే . యలమందరావు. డి ఎల్ సి ఓ కే సుభాషిణి. పడుగుపాడు సహకార సొసైటీ పర్సన్ ఇన్‌ఛార్జ్ కే సుబ్రహ్మణ్యం గోదాములను పరిశీలించారు. 140. లక్షల వ్యయంతో నిర్మించిన ఈ గోదాములు ఆశించిన మేర రైతులకు ఉపయోగపడుతున్న దాఖలాలు లేవని అన్నారు.